ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 195 సోమవారం 21-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# రాహుల్‌తో కలిసి ప్రధాని వద్దకు!

### బీసీ రిజర్వేషన్ల పెంపునకు సహకరించాలని మోదీని కోరనున్న సీఎం రేవంత్

### మోదీ అపాయింట్‌మెంట్ కోసం యత్నం



**హైదరాబాద్, జూలై 20:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సహకరించాలని ప్రధాని మోదీని కోరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీతో కలిసి వెళ్లి మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉందని, ఈ మేరకు ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నారని సమాచారం. తెలంగాణలో చేపట్టిన కులగణన, అందులో వెల్లడైన వివరాలు, అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు తదితర అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నారని తెలిసింది. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో.. ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల అంశంపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఆమో దించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలం టూ కేంద్రానికి పంపిన బిల్లులపై పార్లమెంటులో చర్చ పెట్టించి, ఆమోదింపజేసు కోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఇండియా కూటమి మద్దతు కూడగట్టాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కేంద్రంపై అన్ని వైపుల నుంచీ ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమయ్యారు. పార్లమెంటు సమావేశాల్లో చర్చకు వీలుగా ఇండియా కూటమి ఎంపీలకు.. తెలంగాణలో కులగణన వివరాలు, రిజర్వేషన్ల పెంపు ఆవశ్యకత, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్.. రెండు, మూడు రోజులు అక్కడే ఉండనున్నారు. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించి, కేంద్రానికి పంపిన బిల్లులపై లోక్‌సభలో గళం విప్పుతామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఈ విషయంలో ఇండి కూటమి ఎంపీలందరి మద్దతు కూడగడతా మని తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీలో రాహుల్‌గాంధీతో చర్చిస్తారని, ఇండి కూటమి ఎంపీలతోనూ ప్రత్యేకంగా మాట్లాడ తారని వెల్లడిం చారు. రాహుల్, రేవంత్, భట్టిలతో వెళ్లి మోదీని కలుస్తామని, రాజకీయాలను పక్కనపెట్టి బిల్లులను ఆమోదించాలని కోరుతామని చామల తెలిపారు.

## నేడు, రేపు భారీ వర్షాలు

### 2 రోజులు ఆరెంజ్ అలెర్ట్ జారీ



**హైదరాబాద్, జూలై 20:** రాష్ట్రం లో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు రోజుల పాటు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడా కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక సిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్, జగి త్యాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూ బ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# 'పునర్విభజన'తో దక్షిణాదికి నష్టం

### అన్యాయం జరగనివ్వబోమని చెప్పే కేంద్ర సర్కార్‌పై మాకు నమ్మకంలేదు

### మేము తెలుగు భాషను ఎవరిపై రుద్దనప్పుడు.. హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం ఎందుకు?: కేటీఆర్

**హైదరాబాద్, జూలై 20:** జనాభా నియంత్రణ అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో నిర్వహించిన టాక్ జర్నలిజం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల తరపున వారి సమస్యలను పార్లమెంటులో సమర్థంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని పొందుపర్చారన్నారు. జనాభా ఆధారంగా పార్లమెంటులో ఆయా రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో ప్రతి పదేళ్లకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టేవారన్నారు. అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971లో రాజ్యాంగ సవరణ చేసి లోక్‌సభ స్థానాలను 543కు పరిమితం చేసినట్లు చెప్పారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామన్నారని, ఈలోపు దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన కారణంగా ఇక్కడి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశంలేదన్నారు. దీంతో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య పెరిగి.. అక్కడి వారి ఆధారంగానే కేంద్రప్రభుత్వం ఏర్పడితే.. దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదన్న అనుమానం వ్యక్తంచేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వబోమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పే మాటలను తాము నమ్మడం లేదన్నారు. ఎందుకంటే రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎమ్మెల్యే స్థానాల పెంపుపై దృష్టి పెట్టలేదని, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకశ్మీర్, అసోం రాష్ట్రాలలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచిందని ఆరోపించారు. మందబలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలకు వెళ్లి ఏమీ చేయలేమని చెప్పారు. తాము ఎవరిపై తెలుగు భాషను రుద్దనప్పుడు వాళ్లు ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాగా, ప్రకృతి సహకరించకున్నా.. పంటల సాగుకు సిద్ధపడ్డ రైతులు యూరియా దొరక్క ఇబ్బంది



పడుతున్నారని, వారి కష్టాలను కాంగ్రెస్ సర్కార్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు గండ్ర వెంకటరమణారెడ్డి, వాసుదేవరెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. ఓవైపు కేంద్రమంత్రి సేంద్రియ వ్యవసాయం చేయాలంటున్నారని, మరోవైపు కేంద్రం నుంచి ఎరువులు వస్తేనే తాము పంపిణీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయరంగంపై నిర్లక్ష్యం వహించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అని వారు విమర్శించారు.

## 23 నుంచి మోదీ విదేశాల పర్యటన

**న్యూఢిల్లీ, జూలై 20:**



ప్రధాని మోదీ బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు యూకే, మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదరనుంది. ముందుగా ఈనెల 23, 24 తేదీల్లో ప్రధాని యూకేలో పర్యటిస్తారు. అక్కడ బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో విస్తృతస్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సంతకం చేస్తారు. యూకే పర్యటన తర్వాత మోదీ మాల్దీవులకు వెళ్తారు. అక్కడ 26న జరిగే 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు 2023లో అధికారంలోకి వచ్చాక మోదీ అక్కడికి వెళ్లడం ఇదే మొదటిసారి. గతేడాది మోదీపై, లక్షదీవులపై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో పాటు, చైనా అనుకూల వైఖరి వల్ల ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మాల్దీవులతో మెరుగైన దౌత్యసంబంధాలు, పరస్పర సహకారానికి ఈ పర్యటన దోహదపడుతుందని విదేశాంగ శాఖ భావిస్తోంది.

## అభిశంసనకు సిద్ధం

### జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలన్న తీర్మానం..



**న్యూఢిల్లీ, జూలై 20:** ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయమూర్తి పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన అభిశంసన తీర్మానాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు అంతా సిద్ధమైంది. జస్టిస్ వర్మపై మహాభియోగ తీర్మానం ప్రవేశపెట్టే విషయంలో అన్ని పార్టీలు కలిసి నిర్ణయం తీసుకుంటాయని, కేవలం ప్రభుత్వమే నిర్ణయాన్ని వెల్లడించ బోదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు తెలిపారు. ఈ తీర్మానానికి సంబంధించిన నోటీసుపై ఇప్పటికే 100 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారని వెల్లడించారు. ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశానికి 54 పార్టీలు హాజరుకాగా దాదాపు 40 మంది నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారని పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని రాజ్య సభలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు అధ్యక్షత వహించారు. సభ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ప్రతిపక్షాలను అభ్యర్థించారు. ఆపరేషన్ సిందూర్ సహా అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కిరెణ్ రిజిజు మీడియాకు చెప్పారు. సైద్ధాంతిక విభేదాలను పక్కన పెట్టి ఉభయ సభలు సజావుగా జరిగేలా చూడటం అన్ని పార్టీల బాధ్యత అని అన్నారు.

# కాంగ్రెస్ చెప్పిన లీడర్ మేకింగ్ మిషన్"

### అంటే ల్యాండ్ మాఫియా గాళ్ళకే అవకాశాలా..




రియల్ దందా, చిట్టీలదందా,మాయా వ్యాపారాలతో, ప్రభుత్వభూములను మింగేసి కూడేసిన కుప్పతో పురుగో భూసే తిని పుట్టలో పండకపోగా తనది కాని, రాజకీయాల్లోనూ, జొర్రుతున్నారు,అబ్బో!వీళ్లకు అధికారం, పదవులు తోడైతే,రాజకీయాలంటే ప్రజలకు అసహ్యం కలుగదా!అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు, వీళ్ళ కళ్ళతోనే కార్యకర్తలు, పార్టీ శ్రేణులను చూస్తారు, విబేధాలు, వైషమ్యాలు, కుట్రలు కుతంత్రాలు సృష్టించి పార్టీలను గబ్బు చేస్తారు కదా! అనే ప్రశ్నలు, విమర్శలు ఉత్పన్నమవుతున్నాయి, అనేక అభ్యంతరాలు విమర్శలు, అల్లర్లు ఆటుపోట్లు, శత్రువుల నేపథ్యం నేర ప్రవృత్తి కలిగి, ముప్పావు జీవితం అయిపోయిన వీళ్లకు బాధ్యతాయుతమైన నాయకత్వం,అప్పజెప్పితే, అస్తవ్యస్తంగా ఉన్న వీళ్ళ గతమంతా ఆ రెండు పార్టీల నిర్మాణం పై పడుతుంది అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి"...

"ముద్దికి లాగులేని స్థితి నుంచి విప్లవవామపక్ష ఉద్యమాల్లో జొరబడి, ఆచరణ లేని భూస్వామ్య వ్యతిరేక ఉపన్యాసాలతో విద్యార్థులను, యువకులను రెచ్చగొట్టి దొరికినకాడికి, దోచుకొని,ఆ విప్లవ వామపక్ష ఉద్యమాన్ని దృక్పదాన్ని,అమాయక జనాన్ని గాలికి వొదిలేసి,

మిగతా 5లో...



# బోనమెత్తిన భాగ్యనగరం

### హైదరాబాద్‌లో వైభవంగా బోనాల వేడుకలు

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

### 2,783 ఆలయాల్లో బోనాలకు 20కోట్లు: భట్టి

**హైదరాబాద్, జూలై 20:** శివసత్తుల ఊరేగింపులు, పోతరాజుల విన్యాసాలు, తీన్మార్ డప్పులతో స్టెప్పులు, మంగళ వాయిద్యాలు, కోలాటాలు, జానపద గీతాలు.. ఎటు చూసినా భక్త జనసందోహం, సందడే సందడి... వెరసి భాగ్యనగరం ఆదివారం ఆషాడ బోనల జాతర శోభ సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ హైదరాబాద్ నగర వీధులన్నీ బోనాల ఉత్సవాలతో సందడిగా కనిపించాయి. హైదరాబాద్‌లో ఉన్న అన్ని అమ్మవారి ఆలయాల్లో బోనాల జాతరలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు అమ్మవార్లకు బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అయితే, ప్రధాన ఆలయాల వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. లాల్‌దర్వాజాలోని సింహవాహని ఆలయం, హరిబౌలి అక్కన్నమాదన్న మహంకాళి, చార్మినార్ భాగ్యలక్ష్మి, గౌలిపురా కోటమైసమ్మ, బేలాచందూలాల్ ముత్యాలమ్మ, మీర్‌ఆలంమండి మహంకాళి, కార్వాన్‌దర్బార్ మైసమ్మ, ఎల్‌బీనగర్ ఖిల్లామైసమ్మ తదితర ఆలయాల్లో అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించింది. లాల్‌దర్వాజా సింహవాహని అమ్మవారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అక్కన్నమాదన్న ఆలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, గౌలిపురాలో మంత్రి వాకిటి శ్రీహరి, మీర్‌ఆలంమండి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎల్‌బీనగర్‌లోని ఖిల్లామైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, ఉప్పుగూడ మహంకాళి ఆలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాలిబండ బంగారు మైసమ్మ ఆలయంలో ప్రభుత్వం తరపున మేయర్ విజయలక్ష్మిపట్టువస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజాలో పట్టువస్త్రాల సమర్పణ అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.1290 కోట్లు వ్యయం చేస్తోందని తెలిపారు.

# సోమరం గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్

## పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డికి పెద్దఎత్తున గ్రామస్తుల ఘనస్వాగతం.



**తొలి సమయం తొర్రూరు జూలై 20**
తొర్రురు మండలంలోని సోమరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు..గ్రామానికి రాగానే ఝాన్సి రాజేందర్ రెడ్డి కి గ్రామస్తులు పెద్ద ఎత్తున డీజే సప్పులు, డోలు వాయిద్యాలు, కోలాటలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టుకొని, వారిని కలిసారు. కాంగ్రెస్ కార్యకర్తలు జెండాలు పట్టుకొని హర్షధ్వానాలతో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిమానం, మద్దతు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఝాన్సి రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి అజెండాను స్పష్టంగా ప్రజలకు చేరవేయాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు..పార్టీ నాయకత్వం మార్గదర్శకత్వంలో గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అభివృద్ధిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించాలన్న కృతనిశ్చయంతో పని చేయాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, మండల నాయకులు, ఎంపీటీసీ కోఆర్డినెటర్లు, గ్రామ కమిటీలు, మహిళా నాయకులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామస్థుల సహకారంతో సమావేశం విజయవ ంతంగా నిర్వహించబడింది..

# సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి పాలకుర్తి మినీ స్టేడియం మంజూరుకి విజ్ఞప్తి

## పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

**ొలి సమయం తొర్రూరు జూలై 20**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్‌లోని అధికారిక నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి గారితో విశేషంగా చర్చించారు .ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కావాలన్న అభ్యర్థనను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గం లో యువత ఎక్కువగా ఉన్నందున, అది స్థానిక యువత కోసం, క్రీడా అభివృద్ధి కోసం ఎంతో అవసరమని వివరించారు. దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి "తక్షణమే మంజూరు చేస్తాను అంటూ హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా సీఎం స్పందనపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి ప్రజల తరపున ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది మా నియోజకవర్గానికి ఎంతో ప్రోత్సాహాన్నిచ్చే ముందడుగు" అని పేర్కొన్నారు..



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐఎన్టియుసి శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

**- మంత్రి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో ముందుకు సాగాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచారం చేయాలి - ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 20**
కొత్తగూడెం సింగరేణి, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఐఎన్టియుసి శ్రేణులు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి చురుగ్గా పాల్గొనాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఆదివారం విద్యానగర్ కాలనీలోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి సూచనలతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచారం చేసే విధంగా యూనియన్ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్న పిలుపునిచ్చారు. ఐఎన్టియుసి కి చెందిన కాంట్రాక్ట్ కార్మికులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, కష్టపడి పనిచేసి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని దానికి మీరందరూ కలిసి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అభివృద్ధిలో జిల్లాను పరుగులు పెట్టిస్తున్న పొంగులేటి శీనన్న మనకు అండగా ఉంటాడని స్థానిక యుద్ధానికి అందరు సిద్ధంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి మహిళకు తీవ్రగాయాలు.

**తొలి సమయం పెబ్బేర్**
పెబ్బేరు మండలంలోని రంగాపురం జాతీయ రహదారిపై శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది.ఒకరు మృతి చెందగా మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు పట్టణానికి చెందిన దూదేకుల చిన్న, షాద్ నగర్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.శనివారం తన భార్య పద్మ ప్రియతో కలిసి తన స్వంత కారులో కర్నూల్ కు బయలుదేరారు. మార్గమధ్యలో పెబ్బేరు మండలం రంగాపురం జాతీయ రహదారిపై సందర్శిని హోటల్ ముందు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో దూదేకుల చిన్న (37) అక్కడికక్కడే మృతిచెందగా మృతుడి భార్య



పద్మప్రియకు తీవ్ర గాయాలతో ఎడమ కాలు వెళ్లడంతో హైవే అంబులెన్స్‌లో కర్నూల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించార ు.మృతుడు అన్న దూదేకుల ఖాసిం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం రైతులపై సవతి తల్లి ప్రేమ వద్దు

## బానోత్ రామ్ సింగ్ ఐ ఎఫ్ టి యు.




**తొలి సమయం, ఇల్లందు.జులై, 20.**
యూరియా రైతులకు సరిపడ సరఫరా చేయాలి. కనీసం ఒక రైతుకు యురియా 10 బస్తాలు, డి ఏ పి,20-20,14.13.14, పోటాస్ ,అమ్మోనియా, రిజెక్ట్ గుళికలు, పురుగుమందులు అందించాలి రైతులకు ఎటువంటి షరతులు లేకుండా ఎరువులు మురు అందించాలి సబ్సిడీ పూర్తిసా ాయిలో అమలు చేయాలి. అఖిలభారత రైతు కూలీ సంఘం ఎస్ కె ఎం ఎస్ రాష్ట్ర ఉప అధ్యక్షుడు బానోతు ఊ క్లా మాట్లాడుతూ, ఈ ప్రాంత గిరిజన , హరిజన వాసులు పోడు భూములు నమ్ముకుని సేద్యం చేస్తుంటారు. వర్షాకాలం సీజన్లోనే ఎక్కువగా రైతులకు దుక్కిమందు అవసరం ఉంటుంది. ప్రభుత్వం ఎరువుల కొరత లేదని చెప్తూనే రైతులకు అరిగోస పెడుతుందని, జిల్లాలోని ప్రధానంగా యూరియా చాలా రైతులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. అన్ని మండల కేంద్రంలో ముఖ్యంగా ఏజెన్సీ మండలాల్లో కేంద్రాల్లో సహకార సొసైటీలో యూరియా కొరత తో నిద్రాహారాలు మాని సద్ది మూట చేత పట్టి యూరియా కోసం రైతులు నిరీక్షణ చేస్తున్నారు మండల కేంద్రాల్లోని సహకార సొసైటీకి రైతులు బార్లు తీస్తున్నారు. నెలరోజుల నుండి రైతులు తమ వ్యవసాయ పనులు మానుకొని యూరియా కోసం తిరుగుతూ, యూరియా అంధక ఇబ్బందులు పడుతున్నారు. దళారులకు అక్రమ మార్గంలో చేరకుండా అధికారులు చర్య తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పోలూరి శ్రీనివాసరావు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సింగ్, భూక్య శివ నాయక్ ,పాయం రామారావు, బంగారు లక్ష్మీ ,బాబురావు, వెంకన్న ,నాగేష్ ,మన్సూర్

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం పెద్ద వంగర జులై 20**
పెద్దవంగర మండలం చిట్యాల,బొమ్మకల్ గ్రామాలకు చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులు మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్%ౚ% సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

# లాలూ దర్వాజ తల్లికి పట్టు వస్త్రాలు, మొక్కులు సమర్పించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్..

**తొలి సమయం మహబూబాబాద్ జులై 20 :**



ప్రసిద్ధ దేవస్థానమైన హైదరాబాద్ లాలూ దర్వాజ అమ్మవారికి ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, తాను మొక్కుకున్న మొక్కులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ "మన సంస్కృతి, సంప్రదాయాల్లో దేవాలయాలు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ప్రజల మేలు కోసం నేను ఎల్లప్పుడూ తల్లిదేవిని ప్రార్థిస్తాను అన్నారు అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే ఆలయ కమిటీతో చర్చించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**తొలి సమయం.. వనపర్తి.. జూలై 20**



వనపర్తి పట్టణం 13వ వార్డు రాంనగర్ కు చెందినలిబిబిలిసాయి కిరణ్ కు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ .2లక్షల 50 వేల విలువగల ఎన్ఓసిసీ అందజేశారుతమ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వపరమైన ఎల్ఓసి నీ మంజూరు చేయించాలని ఎమ్మెల్యే ని కుటుంబ సభ్యులు కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించి ఆయనా వైద్యం కోసం రూ . 2 లక్షల 50 వేల విలువగల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించారు మం జూరైన ఆ ఎల్ఓసినీ శనివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో బాధితుడికి అందజేశారుఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# హజ్ యాత్రికులకు ఘనంగా సన్మానం

**తొలి సమయం పెబ్బేర్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమపెబ్బేరు మున్సిపాలిటీ ముస్లింలు జీవిత కాలంలో ఎంతో పవిత్రంగా అలాగే సహసోపేతంగా భావించే హాజ్ యత్ర కు పెబ్బేరు నుండి బయలు దేరుతున్న జామే మసీద్ ఇమామ్ %వీణ%.ఇబ్రహీంసాహెబ్. MD.సోహెల్(గౌస్) ను నేడు పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించి,ఎంతో పవిత్రమైన హాజ్ యాత్ర ను ఎలాంటి అవంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరారు.ఇట్టి సన్మాన కార్యక్రమం లో పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ్ వర్ధన్ రెడ్డి మండలం సీనియర్ నాయకులు బురమోని రాములు యాదవ్,దయాకర్ రెడ్డి,సర్వేష్,వెంకట రమణ,మైనార్టీ నాయకులు షకీల్,%=ూ% బాషా,బునాదీపురం నరేందర్,5,8,12వార్డ్ ఇంచార్జి లు శివ కుమార్,జాంగిర్,రంగం నర్సింహా,సత్యా నారాయణ రెడ్డి నాయకులు బలరాం నాయక్,శ్రీరాములు,గంధంఉత్తమ్,బద్రు,ప్లంబర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్‌లో సమూల మార్పులు

## తండ్రి/భర్త పేరు తొలగింపు పుట్టిన తేదీకి బదులు సంవత్సరమే




**తొలి సమయం వరంగల్ జూలై 20**
ఆధార్ కార్డుల రూపకల్పనలో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ UIDAI) కీలక మార్పులు చేసింది. ఇకపై ఆధార్ కార్డుల్లో పేరు కింద తండ్రి లేదా భర్త పేరు ఉండదు. గతంలో "తండ్రి/భర్త పేరు"గా ఉండేది. తరువాత "C/o (కేర్ ఆఫ్)" అని చూపించసాగారు. తాజా మార్గదర్శకాల్లో ఆ విభాగాన్ని పూర్తిగా తొలగించారు. అలాగే ఇప్పటి వరకూ ఆధార్ కార్డులో పూర్తిగాపుట్టిన తేదీ (DD/MM/YYYY చూపించబడుతున్నది. అయితే తాజా మార్పుల ప్రకారం, ఇకపై కేవలం పుట్టిన సంవత్సరం మాత్రమే ఆధార్‌లో నమోదు చేయనున్నారు. ఈ మార్పులు జూలై 18, 2025 నుండి అమల్లోకి వచ్చినట్టు యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటికే ఆధార్ కార్డు ఉన్నవారు తమ వివరాలను అప్‌డేట్ చేస్తే, వాటిలో ఉన్న తండ్రి/భర్త పేరు స్వయంగా తొలగించబడుతుంది. అలాగే పుట్టిన తేదీ స్థానంలో పుట్టిన సంవత్సరం మాత్రమే చూపించబడుతుంది. అయితే, 18 ఏళ్ల లోపున్న పిల్లల ఆధార్ కార్డుల్లో మాత్రమే తండ్రి పేరు "కేర్ ఆఫ్" రూపంలో ఉండే అవకాశం ఉంది. ఇకపై ఆధార్ నమోదు లేదా అప్డేట్ సమయంలో తండ్రి లేదా భర్త వివరాలను సమర్పించాల్సిన అవసరం లేదని యూఐడీఏఐ స్పష్టం చేసింది. ఈ మార్పులు డేటా గోప్యత, సౌకర్యవంతమైన డిజిటల్ సేవల పరంగా కీలకమైనదిగా యూఐడీఏఐ పేర్కొంది.

# మహిళ సంక్షేమ అభివృద్ధే లక్ష్యం ఎంపీ కడియం కావ్య

## సంగెం, గీసుకొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తొలి సమయం వరంగల్ జూలై 20**మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రజా ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని ఎంపీ కడియం కావ్య తెలిపారు. సంగెం మండల సమాఖ్యలో అదనపు గదులు, గీసుకొండ మండల సమాఖ్యలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఎంపీ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అభివృద్ధి పనుల కోసం ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి సంగెం మండల సమాఖ్యకు రూ. 8 లక్షలు, గీసుకొండ మండల సమాఖ్యకు రూ. 10 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశమిచ్చారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, "మహిళలు కేవలం వంటలకే పరిమితం కాకుండా వ్యాపార రంగాల్లోకి ముందుకు రావాలని ప్రజా ప్రభుత్వం పటిష్ఠంగా పని చేస్తోంది. ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన ఇంద్ర మహిళా శక్తి పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు చర్యలు చేపట్టారు" అని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజా ప్రభుత్వం లక్ష్యం మహిళల ఆర్థిక పురోగతి. పరకాల నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, మహిళా డైరీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి," అని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, "ఇంద్ర మహిళా శక్తి సంబరాల్లో పాల్గొనే ప్రతి మహిళ గత సంవత్సరం ఎంత ప్రగతి సాధించిందో విశ్లేషించి, రాబోయే సంవత్సరం లక్ష్యాలను సెట్ చేసుకోవాలి," అని సూచించారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద మహిళల అవసరాలను స్వయం సహాయక సంఘాల ద్వారా గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాధిక, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ముక్తిపాలీ క్లినిక్ ఆధ్వర్యంలో

# డాక్టర్ గులాం రెహమాన్ షరీఫ్ ఎంబిబిఎస్ ఎమ్మెస్ జనరల్ సర్జన్



**తొలి సమయం వరంగల్ జూలై 20**
వరంగల్ ముక్తిపాలీ క్లినిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వరంగల్ లేబర్ కాలనీలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ గులాం రహ్మాన్ షరీఫ్ ఈ క్యాంప్‌కి నాయకత్వం వహించారు. పేద మరియు మధ్యతరగతి ప్రజలకు శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని, రక్త పరీక్షలు, షుగర్, బిపి వంటి ఆరోగ్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ఇతర వ్యాధులకు సంబంధించి ఆపరేషన్లపై అవగాహన సదస్సును కూడా ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. వరంగల్ క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, అబ్బానికుంట, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరానికి హాజరయ్యారు. ప్రతి నెల రెండు ఉచిత క్యాంపులు నిర్వహించనున్నారు. ముక్తి క్లినిక్ లో డాక్టర్ గులాం రహ్మాన్ షరీఫ్ ప్రతి సోమవారం నుండి శనివారం సాయంత్రం 5 నుండి రాత్రి 9 గంటల వరకు సేవలందించనున్నారు. ఈ నేల 22 వ తేదీ మంగళవారం లేబర్ కాలనీ ముక్తి కాలనీ క్లినిక్ లో మరియు బుధవారం 23 వ తేదీ రంగశాయిపేట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శస్త్ర చికిత్సకు సంబంధించిన వ్యాధులు: హెర్నియా (Hernia), e];È+ (Hydrocele), వెరికోసిస్ (Varico cele), సున్తీ (ఓపెన్ / స్టాప్లర్ విధానంలో)పైల్స్ ( మలం సంబంధిత వ్యాధులు): పైల్స్, ఫిషర్స్, ఫిస్టులా, పైలోనిడల్ సైనస్,మలబద్ధకం మలద్వార రక్తస్రావం, నొప్పి చర్మం మరియు బయట గాయాలకు సంబంధించిన చికిత్సలు: సెల్యులైటిస్ చర్మంలో వాపు,డయబెటిక్ అల్సర్స్ (మధుమేహ బాధితుల గాయాలు)వెరికోస్ వెయిన్‌లులైపోమా, యాబ్సెస్, సిబేషియస్ సిస్టులు,కాలిన గాయాలు, ప్రమాద గాయాలు. అంతర్గత అవయవాలకు సంబంధించిన వ్యాధులు:అపెండిసైటిస్ (Appen dicitis) 24 గంటల్లో చికిత్స అవసరరదుపు నొప్పిలివర్,గ్యాస్ సమస్యలులివర్, ప్యాంక్రియాస్, జీర్ణ సంబంధిత వ్యాధులుజాండిస్, మంచి పచ్చబొమ్మ /పిల్లజ్వరం. మూత్రపిండాలు, పిత్తాశయంలో రాళ్లు మూత్ర విసర్జనలో మంట. గ్రంథులు మరియు హార్మోన్ సంబంధిత సమస్యలు :థైరాయిడ్ గ్రంథి సమస్యలుపై్రోడెనోమా బ్రెస్ట్ క్యాన్సర్ లాంటి గడ్డలు హైపర్‌టెన్షన్ బీపీ, షుగర్,(మధుమేహం)సామాన్య సంక్రమణ వ్యాధులు (వైరల్ ఫీవర్స్): టైఫాయిడ్,డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు.

# వనస్థలిపురం పోచమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢ బోనాల ఉత్సవం

**తొలి సమయం వరంగల్ జూలై 20**
హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం లో గల శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నాడు భక్తిశ్రద్ధలతో ఆషాఢ బోనాల ఉత్సవం నిర్వహించబడింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ పాల్గొన్నారు. ఆయనతో పాటు దేవాలయ చైర్మన్ రాజ్ కుమార్, కార్పొరేటర్‌లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ పల్లకుల్లో బోనాలతో తల్లి సేవలో పాల్గొనడం విశేషంగా కనిపించింది. ఉత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లతో పాటు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను అధికారులు కల్పిం చారు. స్థానిక యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నారు.



# బాబురావు కి శ్రద్ధాంజలి ఘటించిన వెంకట్ గౌడ్



**తొలి సమయం, ఇల్లందు.జూల 20.**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు మృతి చెందారు. ఇల్లందు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ బాబురావు భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మ శాంతించాలని వెంకట్ గౌడ్ కోరారు. బాబురావు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోనిబ్బరంగా ఉండి వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరారు, బాబురావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా నని భరో సా ఇచ్చారు. బాబురావు వెన్నుదన్నుగా నిలిచేవారు నాకు కొండంత అండగా నిలబడేవారు అన్నాడు.

## పాలకుర్తి నియోజకవర్గం

# తొర్రూర్ కాంగ్రెస్‌లో వర్గ పోరు

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి వర్సెస్

### కోపరేట్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్



**తొలి సమయం తొర్రూరు జూలై 20**
తొర్రూరు మండలములోని సోమవారం గ్రామంలో నేడు ఎంపీటీసీ క్లస్టర్ కార్యకర్తల సన్నాహ సమావేశంలో రెండు గ్రూపులుగా విడిపోయినారు. కాకిరాల హరి ప్రసాద్ వారి అనుచరులతో సమావేశం నిర్వహించాడు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వారి వర్గీయులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో గ్రామస్తులు ఏ పక్షాన వెళ్లాలో అయోమయంలో కాంగ్రెస్ పార్టీ వర్గాల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఒకవైపు ఝాన్సీ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా కాకిరాల హరిప్రసాద్ ఈ రోజున వారి యొక్క అనుచరులతో ముఖ్య కార్యకర్తలతో మీటింగ్ ఏర్పాటు చేసినారు రానున్న ఎలక్షన్లలో ఎలక్షన్లో పోరుకు తమ క్యాండిడేట్లు సిద్ధంగా ఉంటారని అన్నారు కాకిరాల హరిప్రసాద్ తరపున ప్రతి గ్రామం నుంచి ఒక సర్పంచ్ క్యాండెట్ ను నిలబెడతాము ఎంపీటీసీ కాండేట్ నిలబెడతాము రానున్న స్థానిక ఎలక్షన్లో ఉధృతంగా సాగే అవకాశం ఉన్నది ఇట్టి కార్యక్రమంలో అభిమానులు ముఖ్య కార్యకర్తలు వారి యొక్క వర్గీయులు అడుగడుగునా స్వాగతం పలికారు అన్న మీ వెంట ఉంటాం అంటూ ప్రతి ఒక్కరు నినాదాలు చేశారు ఈ సమావేశానికి కాంగ్రెస్ వర్గా నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు మాజీ సర్పంచులు గ్రామస్తులతో ఏర్పాటు చేసినారు

## 16 వ వార్డులో ముమ్మరంగా

# ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు

### పనును పరిశీలించిన హౌసింగ్ ఏఈ స్వాతి.



**తొలి సమయం, ఇల్లందు.జూలై. 20.**
ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నందు ఇంది రమ్మఇండ్ల బేస్మెంట్ వరకు పూర్తయిన నిర్మాణ పనులను హౌసింగ్ ఏ ఈ స్వాతి పరిశీలించారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించిన నియమ నిబంధనలు లబ్ధిదారులకు వివరించారు. 16వ వార్డు నందు 15 ఇల్లు మంజూరు అవ్వగా ఇప్పటివరకు 12ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందులో రెండు ఇల్లు బేసిమెంట్ వరకు పూర్తి అవ్వగా మిగిలిన ఇల్లు గ్రౌండింగ్ పనులు జరుగుతున్నవి. లబ్ధిదారులందరూ కూడా త్వరగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలి అన్నారు. ఇల్లందు నియోజ కవర్గంలో2014 లో కోరం కనకయ్య ఉన్నప్పుడే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు చేసింది కూడా కోరం కనకయ్యే అని 16వ వార్డ్ ఇంచార్జ్ వుల్లింగ సతీష్ అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు కోరం కనకయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, లబ్ధిదారులు ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బిమాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్యను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ

### వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్ ప్రతినిధి

**తొలి సమయం వనపర్తి జులై 20**



గత నాలుగు రోజుల క్రితం వనపర్తి పట్టణం పొట్టి శ్రీరాములు చౌరస్తాలో వనపర్తి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య రోడ్డు ప్రమాదానికి గురవడంతో ఎడమ కాలు తుంటిలో విరిగిపోయిందిఈ క్రమంలో హైదరాబాదులోనీ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో శనివారం ఆయన కాలుకు శస్త్ర చికిత్స చేశారువిషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ఆదివారం ఆయనను పరామర్శించారుఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారుకార్యక్రమంలో శశివర్ధన్ రెడ్డి, సురేష్, కిరణ్, నందు తదితరులు పాల్గొన్నారు

## రోబో మైండ్స్ స్కూల్‌లో భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ






**తొలి సమయం హైదరాబాద్, జూలై 20:**
ప్రఖ్యాత రోబో మైండ్స్ స్కూల్ లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికతతో ఆవిర్భవించిన ఈ వేడుకలో చిన్నారులు అమ్మవార్ల వేషధారణలో మెరిశారు. రంగురంగుల వస్త్రాలు ధరించి తలపై బోనాలు మోస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆర్. అలేఖ్య మాట్లాడుతూ ,బాల్యంలోనే మన సంప్రదాయాలను, సంస్కృతిని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ వేడుకను ఏర్పాటు చేశాం. పిల్లల్లో భక్తి భావన పెంచేలా కార్యక్రమాలు రూపొందించాం అని తెలిపారు.పండుగకు హాజరైన తల్లిదండ్రులు, అతిధులు పిల్లల ప్రదర్శనలతో మంత్ర ముగ్ధులయ్యారు. బోనాలు, కొలాటాలు, పాటలు, నృత్యాలతో విద్యార్థులు అమ్మవారికి తమ భక్తిని అర్పించారు. అంతటా ఉత్సాహం, ఉల్లాసం, భక్తి శ్రద్ధల వాతావరణం నెలకొంది.

## దంతాలపల్లి మండల కేంద్రంలో పందుల సమస్యతో ఇబ్బందిలు పడుతున్న ప్రజలు



**తొలి సమయం దంతాలపల్లి జూలై 20 2025:**
దంతాలపల్లి మండల కేంద్రంలోని కౌశిక్ వైన్స్ సమీపంలో, విద్యుత్ కేంద్రం కు ఆనుకుని ఉన్న డ్రైనేజీ కాలువ ప్రక్కన, సాయంత్రం సమయంలో వివిధ షాపులలో నుండి తీసుకువచ్చిన, చెత్తాచెదారాలు పడి వేయడంతో, అదేవిధంగా మద్యపాన ప్రియులు సమీపంలోని కౌశిక్ వైన్స్ లో మద్యం సేవించి, మల మూత్ర విసర్జన చేయడం, డ్రైనేజీలో ఆగిన మురికి నీటిలో దోమల బెడద, మరియు పందుల వీర విహారం దుర్గంధం మురుగు వాసన లతో, సమీప ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, ఇట్టి సమస్యపై ఎన్నోమార్లు ,గ్రామపంచాయతీ అధికారులతో మరియు గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో విన్నపం చేసుకున్న, ఎటువంటి ప్రతిస్పందన లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, వర్షాలతో పాటు ఇండ్లలో నుండి వచ్చే డ్రైనేజీ కాలువ మురికి నీటితో, నిలిచిపోయిన మురికి నీటి అడ్డాలుగా మారిపోయి ,మురికి నీటిలో పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ చుట్టుపక్కల ప్రాంతాలను దుర్గంగా మార్చుతున్నాయి, ఈ మురికి నీటి పరిస్థితిల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి స్థానికంగా వైరల్ జ్వరాలు వ్యాపిస్తాయని ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే ఈ డ్రైనేజీ సమస్యను మరియు పందుల సమస్యను చెత్త చెదారం ఇక్కడ వేయకుండా, నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ఇందిరమ్మ బాట పల్లె ప్రగతి యాత్ర

**తొలి సమయం దంతాలపల్లి జూలై 20 2025**




ఈరోజు పెద్దముప్పారం గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా,,రాంచందర్ నాయక్ గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ,కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంక మోగించాలని ,కార్యకర్తలు ఐక్యంగా కలిసి పోరాడాలని ఆదేశించారు .ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ,క్లస్టర్ ఇంచార్జిలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంచనగిరిలో బోనం ఎత్తిన మంత్రి కొండా సురేఖ

### కోటగండి మైసమ్మ తల్లి ఆలయంలో బంగారు బోనం సమర్పణ



**తొలి సమయం వరంగల్ జూలై 20**
వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో బోనాల పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తన సొంత గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో బంగారు బోనం ఎత్తుకుని కోటగండి మైసమ్మ తల్లి ఆలయంలో సమర్పిస్తూ మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, డాక్టర్ అప్పాల అభిలాష్, కొండా సుష్మిత పటేల్ (చిట్టక్క)తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి కనిపించింది.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రజల ఆధ్యాత్మికతకు బోనాలు ప్రతీక. ప్రకృతిని తల్లిగా భావించే సంప్రదాయం మనకు ఎంతో గొప్పదైనది. బోనాల పండుగ ద్వారా అమ్మవార్లకు మన కృతజ్ఞతలు తెలియజేస్తాం," అని అన్నారు. అలాగే, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో బోనాల ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతో షాలతో, సకల సంపదలతో జీవించాలన్న ఆకాంక్షను మంత్రి వ్యక్తం చేశారు. కోటగండి మైసమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, మంగళహారతులతో ఈ వేడుక ఘనంగా ముగిసింది.

## నకిలీ ఎలక్ట్రికల్ ఉత్పత్తుల విక్రయదారులపై వరంగల్ పోలీసుల దాడి

### ఆరుగురు అరెస్ట్, రూ.32 లక్షల ఉత్పత్తులు స్వాధీనం

**తొలి సమయం వరంగల్ జూలై 20**
వరంగల్ ప్రఖ్యాత బ్రాండ్ల పేరుతో నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలను విక్రయిస్తున్న ముఠాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ విభాగం పట్టుకుంది. హన్మకొండ, కేయూసీ, మట్టెవాడ పోలీసుల సహకారంతో నిర్వహించిన సమిష్టి ఆపరేషన్‌లో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.32 లక్షల విలువైన నకిలీ ఎలక్ట్రికల్ వస్తువులు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన నిందితులు1. పొనమారం చౌదరీ (30), హన్మకొండ2. రాజ్‌పురోహిత్ బీరుసింగ్ (60), రామన్నపేట3. కాంతిలాల్ (34), హన్మకొండ4. పురోహిత్ శ్రవణ్‌కుమార్ (28), హైదరాబాద్5. పురోహిత్ భరత్‌కుమార్ (35), హైదరాబాద్6. అమృత్ జైన్ (42), హైదరాబాద్7. ప్రముఖ బ్రాండ్లు ం పాలీకాబ్, వి.గార్డ్, గోల్డ్‌మెడల్, ఫినోలెక్స్, లీగ్రాండ్, చార్‌భుజా, యాంఖర్ పేర్లతో నకిలీ కరెంట్ వైర్లు, స్విచ్‌బోర్డులను నగరంలోని మూడు దుకాణాల ద్వారా విక్రయిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది .దాడులు జరిపిన షాపులు :మహేంద్ర ఎంటం ్ప్రైజెస్, జె.పి.ఎన్ రోడ్,వరంగల్ శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్, హనుమాన్‌నగర్, హన్మకొండ,సాయి గణేష్ ఎలక్ట్రికల్స్, కేయూ రోడ్ఈ మూడు దుకాణాల నుంచి మొత్తం రూ.31.51 లక్షల నకిలీ సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తెలిపారు.నిందితులపై కేసుల పుట్టం:అరెస్టైన వారిలో పురోహిత్ భరత్ కుమార్‌పై హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు కేసులు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. పొనమారం చౌదరీ, కాంతిలాల్‌లపై కూడా గతంలో కేసులు నమోదైనట్టు తెలిపారు.ప్రజలకు హెచ్చరిక:నకిలీ వస్తువులు కస్టమర్ల ప్రాణాలకు ప్రమాదకరమని,



ప్రజలు ఎలక్ట్రికల్ ఉత్పత్తులు అధికారిక అవుట్‌లెట్లలోనే కొనుగోలు చేయాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు. నకిలీ బ్రాండ్లను గుర్తించడం కష్టంగా ఉండే నేపథ్యంలో, వినియోగదారులు నకిలీ ఉత్పత్తులను అనుమానాస్పదంగా భావిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అభినందనల జల్లు:ఈ ఆపరేషన్‌లో సహకరించిన ఏ.ఎస్పీ శుభం, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ఇతర ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందిని డీసీపీ అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### మునిగలవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇసంపెల్లి వెంకటేష్



**తొలి సమయం నెల్లికుదుర్ జూలై 21.**
నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి అందించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్సంపెల్లి వెంకటేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేదల కోసం పని చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబం ఏదో ఒక లబ్ది లబ్ధి పొందు తుందని అన్నారు. ముఖ్య మంత్రివర్యులు CM. గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం సహాయ నిధి పథకం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుం దన్నారు. మహ-బాద్ ఎంపీ బలరాం నాయక్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గారి కృషితో సీఎం సహాయ నిధి ద్వారా మునిగలవీడు గ్రామ నివాసి వడ్కాపురం వెంకటనర్సు గారికి 30 వేల రూపాయల చెక్కు మంజూరు అయింది .మునిగలవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇసంపెల్లి వెంకటేష్. మాజి సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు గారు ఇట్టి చెక్కును వెంకటనర్సు గారికి అదించారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ. ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, మహ-బాద్ ఎంపీ బలరాం నాయక్, మహ-బాద్ శాసనసభ్యులు M.L.A. డాక్టర్ భూక్య మురళి నాయక్ గారికి లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మునిగలవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు E.వెంకన్న బైస లింగం E.మల్లయ్య B.ప్రణీత్ రావ్ E.వంశీతరుణ్ K.నవీన్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పడమటి గూడెం గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**తొలి సమయంనర్సింహాల పేట 20:**
నర్సింహులపేట మండలం పడమటి గూడెం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పలయ్య ఆధ్వర్యంలో బొడ్రాయి సెంటర్ల డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఉప సభ పతి రామచందర్ నాయక్ గారి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సలహా సూచన మేరకు జక్కుల మానసకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రజాపాలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరి ఇంటి దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలను ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంటుందని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇస్తామని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు గ్రామ కార్యకర్తలు కలిసికట్టుగా అనేక రకాల సేవా



కార్యక్రమాలు చేశారని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో నిరుపేదలకు ఇండ్లు ప్రారంభం పునాది లెవెల్ లో ఉన్నాయని మరో 70 ఇల్లు టార్గెట్ చేసి కడతారని దీనిపై ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రతాపరెడ్డి సొసైటీ డైరెక్టర్ ఏకసాయిలు గౌడ్ తెలంగాణ ఉద్యమకారుడు ఉపేందర్ గౌడ్ మధు గౌడ్ సైదులు బషీర్ భాష అశోక్ ముదిరాజ్ యకయ్య మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కాంగ్రెస్ చెప్పిన లీడర్ మేకింగ్ మిషన్”
# అంటే ల్యాండ్ మాఫియా గాళ్ళకే అవకాశాలా..

జాతీయ పార్టీల్లో నికార్సైన నాయకులులేరా! తెల్లకాగి తంలాంటి యువకులు లేరా, దేశం గొడ్డు పోయిందా!

మేలైన కరుడు గట్టిన వ్యాపార ధోరణి ఉన్న స్వార్ధనికి నాయకత్వం ఇస్తే..

రెండు జాతీయ పార్టీలు నక్కలకు నాట్య వేదికలుగా అవ్వడం కాయం అని రాజకీయ పరిశీలకుల వెటకారాలు, విమర్శలు

తొండముదిరి ఊసరవెళ్లి అయినట్లు నానా గడ్డికరిసి

కూడేసిన కుప్పలో కొంత చిమ్మితే పదవులు ఇస్తారా!

గ్రామాల్లో ఫాలోయింగ్ ఏపాటిదో ఇన్వెస్టిగేషన్ ఉండాలి కదా!






**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి జులై 20:** రెండు జాతీయ పార్టీల్లో వాటి వాటి బావజాలాలు, కమిట్మెంట్,ఉన్న నాయకులు, కార్యకర్తలతో నిర్మాణం ఉండాలని, రాజకీయ విశ్లేషకుల విశ్లేషణలు ఉన్నాయి, జాతీయ వాదం పేరున బీజేపీ, రాజ్యాంగం కాపాడుదాం అని కాంగ్రెస్ పార్టీ, రెండు పరస్పర భిన్న కోణాలు ఉన్న పార్టీల్లో మచ్చలేని తెల్లకాగితం లాంటి యువకులను కార్యకర్తలుగా నాయకులుగా తీర్చి దిద్దాలి, అధికార, ప్రతి పక్ష పార్టీల్లో ప్రజాస్వామ్యం పండాలి ప్రజలకు మంచి పరిపాలన అందించాలి అని ప్రజలు కోరుకుంటున్నారు కాని మానుకోట జిల్లాలో ఈ రెండు పార్టీల్లో అందుకు భిన్నంగా, డబ్బు కోసం దొరికిన ప్రతి అడ్డదారిని వదుల కుండా నానా గడ్డి కరిసి నైతిక పతనం అయ్యినోళ్లకు జాతీయ పార్టీలు అడ్డాలు గా మారుతున్నాయి అని, ఆ పార్టీల్లోని కమిట్మెంట్ ఉన్న క్యాడర్ లో విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి

### కాంగ్రెస్ పార్టీ చెప్పింది ఏమిటి! చేస్తుంది ఏమిటి?

మానుకోట చరిత్రలో లేని విజయంతో రాష్ట్రంలోనే మానుకోట కాంగ్రెస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టేసింది . ప్రజలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో కసితో ఓట్లు గుద్దేశారు.. గత ప్రభుత్వ దోపిడికి నిరసనగా ప్రజలు ఇచ్చిన తీర్పుగా కాంగ్రెస్ పార్టీ భావించింది, కనుక వెంటనే, గెలిచిన శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ శబదం చేశారు. అక్రమంగా కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. ఇంచు ఇంచు లేకుండా రికవరీ చేస్తాం అన్నారు. కానీ ఇంతవరకు అటు వైపు రవ్వంత కార్యాచరణ లేదు. పైగా భూములు దోచుకున్నోళ్ళు, నేర చరిత్ర ఉన్నోళ్లు గతంలో బిఆర్ఎస్ లో తిరిగినోళ్లు ఇప్పుడు కాంగ్రెస్ లో చక్రం తిప్పుతున్నారు. లీడర్ మేకింగ్ మిషన్ కాస్త... లీడర్ చిల్లింగ్ మిషన్ అవుతోంది. అడ్డదారిలో అడ్డంగా కుబేరులు అయితే పర్వాలేదు కానీ అంబేద్కర్ పూలే పెరియార్ బహుజన వాదం బీసీ వాదం అంటూ మెల్లగా జాతీయ పార్టీలో జొరబడి నయా ముసుగు వేసుకొని నయా మోసలతో వేదికలపై ఆచరణలేని, అర్ధరహితమైన, మెదడుకు, నాలుకకు సంబంధం లేని కాకి అరుపులతో శేష జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నారు.. కనుక రెండు జాతీయ పార్టీలు భావజాలపరమైన అడ్డుగోడలు ఏర్పడాలి.. రాజకీయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలంటే లీడర్ మేకింగ్ మిషన్, సబ్కా సాత్ సబ్కా వికాస్, జాతీయవాదం పై అంకిత భావం ఉన్న, అధ్యయనం చేసిన విద్యార్థి యువకుల నుండి నాయకులను తయారు చెయ్యాలి, పలు వలలకు చిక్కకుండా తప్పించుకున్న జిత్తుల ఎత్తుల అవినీతి కుందేళ్లకు అవకాశం ఇవ్వొద్దు, అధికారం, ప్రతిపక్షం, పాత్రలను రెండు జాతీయ పార్టీలు స్పష్టతతో కూడిన వైఖరిని అవలంబించాలని, జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు..

“ముడ్డికి లాగులేని స్థితి నుంచి విప్లవవామపక్ష ఉద్యమాల్లో జొరబడి, ఆచరణ లేని భూస్వామ్య వ్యతిరేక ఉపన్యాసాలతో విద్యార్థులను, యువకులను రెచ్చగొట్టి దొరికినకాడికి, దోచుకొని,ఆ విప్లవ వామపక్ష ఉద్యమాన్ని దృక్పదాన్ని,అమాయక జనాన్ని గాలికి వొదిలేసి, రియల్ దందా, చిట్టీలదందా,మాయా వ్యాపారాలతో, ప్రభుత్వభూములను మింగేసి కూడేసిన కుప్పతో పురుగో భూసే తిని పుట్టలో పండకపోగా తనది కాని, రాజకీయాల్లోనూ, జొర్రుతున్నారు,అబ్బో!వీళ్లకు అధికారం, పదవులు తోడైతే,రాజకీయాలంటే ప్రజలకు అసహ్యం కలుగదా!అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు, వీళ్ళ కళ్ళతోనే కార్యకర్తలు, పార్టీ శ్రేణులను చూస్తారు, విబేధాలు, వైషమ్యాలు, కుట్రలు కుతంత్రాలు సృష్టించి పార్టీలను గబ్బు చేస్తారు కదా! అనే ప్రశ్నలు, విమర్శలు ఉత్పన్నమవుతున్నాయి, అనేక అభ్యంతరాలు విమర్శలు, అల్లర్లు ఆటుపోట్లు, శత్రువుల నేపథ్యం నేర ప్రవృత్తి కలిగి, ముప్పావు జీవితం అయిపోయిన వీళ్లకు బాధ్యతాయుతమైన నాయకత్వం,అప్పజెప్పితే, అస్తవ్యస్తంగా ఉన్న వీళ్ళ గతమంతా ఆ రెండు పార్టీల నిర్మాణం పై పడుతుంది అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి”


## గంజాయి తాగితే నరాలు పనిచేయవు..
### దూరంగా ఉండండి

**సంగారెడ్డి, జూలై 20:** నిత్యం పొలిటికల్ ప్రసంగాలు, ప్రత్యర్థి పార్టీలకు కౌంటర్లు ఇచ్చే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొత్త పాత్రలో కనిపించారు. సంగారెడ్డిలో ఆదివారం రాత్రి అట్టహాసంగా నిర్వహించిన బోనాల జాతర వేదికగా యువతకు హితబోధ చేశారు. గంజాయి తాగితే నరాలు పనిచేయవని, ఎందుకు పనికిరాకుండా పోతారని సూచించారు. మద్యానికి కూడా దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులను బాధపెట్టకుండా మంచి భవిష్యత్తు కోసం యువత శ్రమించాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గంజాయి తోపాటు మత్తుపదార్థాల జోలికి వెళ్లి తల్లిదండ్రులకు గుండెకోత మిగల్చవద్దని కోరారు. తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని పదేపదే సూచించారు.

## మోదీ సేవలు ఇంకొన్నాళ్లు అవసరం

- ఆయన ప్రపంచంలోనే అత్యుత్తమ నేత - ఏఐతో మహిళల కొలువులకు ముప్పు

- బీజేపీ సీనియర్ నేత రాంమాధవ్



**హైదరాబాద్, జూలై 20:** దేశం కోసం ప్రధాని మోదీ ఎంతో శ్రమిస్తున్నారని, ఆయన సేవలు మరికొన్నాళ్లు అవసరమని బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ అన్నారు. భారత్ విశ్వగురుగా, బ్రాండ్ భారత్‌గా ఎదగాలంటే ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని వ్యాఖ్యానించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దూరదృష్టి ఉండాలని, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన అడుగులు ఉండాలని అభిప్రాయపడ్డారు. రాంమాధవ్ రచించిన ‘ది న్యూ వరల్డ్– ట్వంటీ ఫస్ట్ సెంచరీ గ్లోబల్ ఆర్డర్ అండ్ ఇండియా’ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో నిర్వహించారు. 21వ శతాబ్దంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన పరిణామాలు, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల్లో భారత్ పాత్రను పుస్తకంలో వివరించారు. ఈ సందర్భంగా రాంమాధవ్ మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యుత్తమ నాయకుడని, ఆయనను ప్రపంచ దేశాలు సైతం గౌరవిస్తున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాల్లో సాంకేతిక పరిజ్ఞానమే కీలకపాత్ర పోషించబోతోందని చెప్పారు. అప్పుడే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్(ఏజీఐ) కూడా అందుబాటులోకి వచ్చిందని, ఇది మరింత వాడుకలోకి వస్తే 30 శాతం ఉద్యోగాలు కోల్పోవడం ఖాయమని తెలిపారు. అందులో మహిళలే ఎక్కువ ఉంటారని, ఎందుకంటే వారికి సంబంధించిన ఉద్యోగాల్లోనే ఏజీఐ వినియోగం ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎఫ్ఎస్ అధికారి వెంకటేశ్ వర్మ, నల్సార్ వీసీ ప్రొఫెసర్ కృష్ణదేవరావు, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ రూప వాసుదేవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి చేరిన పంచాయితీ...

**బండి వర్సెస్ ఈటల మాటల యుద్ధం.. హైకమాండ్ స్పందనపై ఉత్కంఠ**

**నేడు నడ్డాతో రాంచందర్‌రావు భేటీ**

**హైదరాబాద్, జూలై 20:** కమలం పార్టీ పంచాయితీ ఢిల్లీకి చేరింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బహిరంగంగా చేసిన తీవ్ర విమర్శలు బీజేపీతోపాటు మిగతా రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే..! దీనిపై పార్టీ అధినాయకత్వం ఎలా స్పందించబోతోంది? అనేది ఉత్కంఠంగా మారింది. ఈటలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందా? లేక సంజయ్‌తో సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు కూడా ఢిల్లీ వెళుతుండడంతో.. అధిష్ఠానం వైఖరి ఆసక్తికరంగా మారిందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈటల వ్యాఖ్యలకు సంబంధించి రాష్ట్ర పార్టీ ముఖ్యులు వీడియో క్లిప్పింగ్‌లను శనివారమే పార్టీ అధినాయకత్వానికి నివేదించగా, ఆదివారం మరో నివేదికను అందించినట్లు సమాచారం. ఈటల నాలుగేళ్ల క్రితం పార్టీలో చేరినప్పటి నుంచి.. ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యతను ఈ నివేదికలో పొందుపరిచారు. “ఈటల రాజేందర్, ఆయన అనుచరులు బీజేపీలో చేరి నాలుగేళ్లయ్యింది. నాటి కేసీఆర్ సర్కారు ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, కేసులు పెట్టి జైలుకు పంపేందుకు సిద్ధమైతే.. బీజేపీ ఆదుకుంది. పార్టీలో చేర్చుకుని, హుజూరాబాద్ ఉప ఎన్నికలో టిక్కెట్ ఇచ్చింది. ఆయన గెలుపుకోసం పార్టీ శ్రేణులు అహరహం శ్రమించాయి. 3 వేల మంది కాషాయ కార్యకర్తలతోపాటు ఆరెస్సెస్ కార్యకర్తలు, జాతీయవాదులంతా హుజూరాబాద్‌లో ఊరూరా పాగా వేసి.. సొంత ఖర్చుతో తింటూ, సత్రాల్లో, చెట్ల కింద బస చేస్తూ.. ఇంటింటికీ వెళ్లి, ఈటల గెలుపును భుజాన వేసుకుని పనిచేశారు.

## బోనమెత్తిన అక్కాచెల్లెళ్లు

**-బోనాల శోభతో కనకమామిడి కళకళలాడింది**

**-వీక్షకులకు అంబరమంటిన సంబరానిచ్చిన చిన్నారులు**



**చేవెళ్ల జులై 20 :** మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలో ఆదివారం బోనాల శోభతో కనకమామిడి కళకళలాడింది.డప్పు చప్పుళ్ల మోతలు.. పోతురాజుల విన్యాసాల నడుమ ..ఆడబిడ్డలు,అక్కాచెల్లెళ్లు బోనాలను తలకు ఎత్తుకొని ఊరేగింపుగా మైసమ్మ తల్లి గుడి బాట పట్టి నైవేద్యాన్ని సమర్పించారు.సాంప్రదాయ దుస్తుల్లో అక్కా చెల్లెళు తమ గృహాల నుంచి సాంప్రదాయ బద్దంగా అలరించిన బోనాలను మైసమ్మ తల్లికి సమర్పించి వీక్షకులకు అంబరమంటిన సంబరానిచ్చారు.

## ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం

**భవిష్యత్ కార్యాచరణపై 3న సదస్సు: ఆర్.కృష్ణయ్య**



**రాంనగర్, జూలై 20 :** రాష్ట్రంలో 56 శాతం బీసీ జనాభా ఉందని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. అయితే చట్టపరంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆదివారం జరిగిన బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టంలోని లొసుగుల సాకుతో రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు, కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న బీసీ కులగణన వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణకు ఆగస్టు 3న రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు కులాల వారీగా జనాభా లెక్కలు పక్కాగా చేయాలని ప్రధాని మోదీని కోరారు. ఆ లెక్కల ద్వారా జనాభా నిష్పత్తి మేరకు రిజర్వేషన్లు అందే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 253 డీ6, టీ6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. ఆగస్టు 3న జరిగే సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కుల సంఘాలను ఆహ్వానిస్తున్నామని, వారి అభిప్రాయం ప్రకారం భవిష్యత్ ఆలోచన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటే ష్, జిల్లపల్లి అంజి, సతీష్, సుధాకర్, రాందేవ్, పృథ్వీరాజ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కడుపు‘కోత’ల్లో టాప్

**రాష్ట్రంలో 58% సిజేరియన్ ప్రసవాలే..**

**దేశంలో తెలంగాణదే మొదటి స్థానం**

**ప్రైవేటులో 73%, సర్కారీలో 48%**

**రాష్ట్రంలో ప్రతి గంటకు 27 సిజేరియన్లు**

**25 జిల్లాల్లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో 80-90 శాతం శస్త్రచికిత్స కాన్పులే**

**8 జిల్లాల్లోని సర్కారీ ఆస్పత్రుల్లో 70%**

**వైద్య శాఖ తాజా నివేదికలో వెల్లడి**



**హైదరాబాద్, జూలై 20:** “ఇప్పుడు సిజేరియన్ అంటే షాక్ అవుతున్నావు కదూ..! మార్క్ మై వర్డ్స్.. ఇంకో 30 ఏళ్ల తర్వాత నార్మల్ డెలివరీ అంటే అంతా షాక్ అవుతారు”... ఇది ‘అదిరింది’ అనే సినిమాలో ఓ ప్రైవేటు ఆస్పత్రి ఎండీ పాత్రలో ఎస్.జే.సూర్య మరో డాక్టర్‌తో చెప్పే డైలాగ్. అదే సీన్ ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోంది. భవిష్యత్తులో సాధారణ ప్రసవం అయిందంటే అద్భుతం జరిగిందనే మాటలు వినిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. రాష్ట్రంలో సహజ ప్రసవాలు తగ్గుతున్నాయి. ఏటికేడు ‘కడుపు కోతలు’ పెరిగిపోతున్నాయి. దేశంలోనే సిజేరియన్ ప్రసవాల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. ప్రభు త్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం ఉండటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో ప్రతి గంటకు 27 సిజేరియన్ డెలివరీలు జరుగుతున్నాయి. ఈ ఏడాది మే, జూన్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో కలిపి మొత్తం 67,103 ప్రసవా లు జరగ్గా.. అందులో 39,300 (58%) సిజేరియన్లే. ప్రైవేటు ఆస్పత్రుల్లో 73 శాతానికిపైగా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 48% సిజేరియన్ ప్రసవాలేనని వైద్య ఆరోగ్యశాఖ సర్కారుకు ఇచ్చిన తాజా నివేదికలో పేర్కొంది. రెండు రోజుల క్రితం వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది.

### ‘ప్రైవేటు’లో 25 జిల్లాల్లో 80 శాతం సీ-సెక్షన్లే

రాష్ట్రంలో ప్రైవేటు ఆస్పత్రులు ఎడాపెడా సిజేరియన్ (సీ సెక్షన్) ప్రసవాలు చేసేస్తున్నాయి. సాధారణ ప్రసవమంటే ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు. అదే సిజేరియన్ అయితే కనీసం నాలుగైదు రోజులన్నా ఆస్పత్రిలో ఉండాలి. బిల్లు కూడా ఎక్కువ అవుతుంది. కొన్ని కేసుల్లో బిడ్డ అడ్డం తిరిగిందనే సాకుతోనూ కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు సిజేరియన్ ప్రసవాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో నిర్మల్, పెద్దపల్లి, సిరిసిల్ల, సిద్దిపేట, నిజామాబాద్, ములు గు జిల్లాల్లో 90% వరకు సిజేరియన్ డెలివరీలే కావడం గమనార్హం. అలాగే 80–90% మధ్యలో సిజేరియన్ జరుగుతున్న జిల్లాల జాబితాలో గద్వాల, ఆసిఫాబాద్, వికారాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, సూర్యాపేట, ఖమ్మం, జగిత్యాల, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, మంచిర్యాల, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాలు ఉన్నాయి. ఒక్క మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మాత్రమే కేవలం 47% డెలివరీలు సిజేరియన్లని వైద్యఆరోగ్య శాఖ నివేదికలో వెల్లడైంది. మిగిలిన ఏడు జిల్లాల్లో 67–79% మధ్యలో సిజేరియన్లు జరుగుతున్నట్లు ఆ రిపోర్టులో పేర్కొంది. ఈ ఏడాది మే, జూన్ నెలల్లో రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో 28,440 ప్రసవాలు జరగ్గా, అందులో 20,876 (73%) డెలివరీలు సిజేరియన్లేనని ఆ నివేదికలో వెల్లడైంది.

### ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ అదే పరిస్థితి

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ 48% సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రధానంగా 8 జిల్లాల్లోని సర్కారీ దవాఖానాల్లో 70% ప్రసవాలు సిజేరియన్లేనని ఆ నివేదికలో వెల్లడైంది. జగిత్యాల (75%), నిర్మల్ (74), పెద్దపల్లి (73), హన్మకొండ (73), కరీంనగర్ (71), సిరిసిల్ల (71), వరంగల్ (69), మహబూబాబాద్ (67) జిల్లాల్లో సిజేరియన్లు ఎక్కువగా జరుగుతున్నాయి. 20 జిల్లాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రాష్ట్ర సగటు 48% కంటే ఎక్కువగా సీ సెక్షన్లు జరుగుతున్నాయని ఆ నివేదిక పేర్కొంది. సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగే జిల్లాల జాబితాలో మేడ్చల్ మల్కాజిగిరి అగ్రస్థానంలో ఉంది. అక్కడ జరిగే ప్రతి వంద ప్రసవాల్లో 74 సాధారణ ప్రసవాలే. ఆ తర్వాత స్థానాల్లో గద్వాల (72), ఆసిఫాబాద్ (71), ఆదిలాబాద్ (69) జిల్లాలు ఉన్నాయి. మే, జూన్ నెలల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మొత్తం 38,663 ప్రసవాలు జరగ్గా, అందులో 20,239 సాధారణ, మిగిలిన 18,424 సీ సెక్షన్ జరిగాయి.

### సిజేరియన్ల తగ్గింపునకు కార్యాచరణ

రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాలు పెరిగిపోతుండడంపై సర్కారు ఆందోళన వ్యక్తం చేస్తోంది. కొంతమేరకు తగ్గించేందుకు కార్యాచరణ చేపట్టింది. ప్రధానంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో జరిగే సీ సెక్షన్ ప్రసవాలపై ఆడిట్‌ను పకడ్బందీగా నిర్వహించాలని నిర్ణయించింది. ఎక్కువ సీజేరియన్లు చేస్తున్న వాటిపై నిఘా పెట్టనుంది. అలాగే సాధారణ ప్రసవాలపై గర్భిణులకు అవగాహన కల్పించనున్నారు. ‘హైరిస్క్ ప్రెగ్నెంట్’ కేసులను ముందుగానే గుర్తించి, రిఫరల్ ఆస్పత్రులకు పంపనున్నారు. వైద్య విద్య సంచాలకులు, వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లో మిడ్‌వైఫరీ సేవలను మరింత బలోపేతం చేయనున్నారు.